బీఆర్ఎస్‌కు ఆదరణ తగ్గలేదు

మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యేగా రెండోసారి ఎన్నికైన తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను మంగళవారం కార్వాన్ నియోజకవర్గం బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కె.సి.శేఖర్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తలసాని మాట్లాడుతూ.. నగరంలో బీఆర్ఎస్‌కు ఆదరణ తగ్గలేదని అన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకుడు శేఖర్ రెడ్డితో పాటు సురేందర్‌రెడ్డి పాల్గొన్నారు. - మెహిదీపట్నం డిసెంబర్ 5

నాణ్యమైన వైద్యం అందించాలి

ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించడానికి గోల్కొండ ప్రభుత్వ ఏరియా దవాఖాన డాక్టర్లు కృషి చేయాలని కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్ మొహినుద్దీన్ అన్నారు. మంగళవారం గోల్కొండ ఏరియా దవాఖాన సూపరింటెండెంట్ మహ్మద్ మజారుద్దీన్, డాక్టర్లు టోలిచౌకిలోని ఎమ్మెల్యే కార్యాలయంలో కౌసర్ మొహినుద్దీన్ మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. దవాఖానకు దూరప్రాంతాల నుంచి రోగులు వస్తారని, వారందరికీ ఇబ్బందులు కలుగకుండా వైద్యం అందేలా చూడాలని సూచించారు. దవాఖాన అభివృద్ధికి చర్యలు తీసుకుంటానని అన్నారు. - మెహిదీపట్నం, డిసెంబర్ 5

ఘనంగా కాలభైరవ జయంతి

కాలభైరవ జయంతి సందర్భంగా మంగళవారం స్వామి వారికి అభిషేకం, అలంకరణ అనంతరం అన్న ప్రసాద పంపిణీ చేశారు. రహీంపుర పరిసర ప్రాంతాలకు చెందిన భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చి పూజలు చేశారు.

కార్యక్రమంలో ఎస్.ఎస్.కె. సమాజ్ ప్రధాన కార్యదర్శి కాటిగర్ శంకర్ రావు, కార్యక్రమ చైర్మన్ తిరమలి జై ప్రకాశ్, వైస్ చైర్మన్ గోరక్ జగదీశ్, ఎస్.ఎస్.కె. సమాజ్ మీ డియా చైర్మన్ హెచ్.కుమార్, డి. సురేశ్, మలంగ్ షా, డి. నర్సింగ్ రావు, వి.సంజయ్, ఆర్. కమల్, కె.బాలాజీ, సునీల్, రాజు, వెంకటేశ్, రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

- అబిడ్స్, డిసెంబర్ 5

BEFORE THE HON'BLE TRIBUNAL TELANGANA ENDOWMENTS AT HYDERABAD

O.A. No. 51 of 2017

Between:

1. The Asst. Commissioner, Endowments Department, Hyderabad District & another, ... Applicants

And

1) L.Sohanlal, S/o L.Dhannu Singh,

To

L.Sohanlal, S/o. L.Dhannu Singh R/o H.No.14-10-331/B, Lower Dhoolpet, Hyderabad-500 006.

As per Orders of the Hon'ble Endowments Tribunal, Barkatpura, Hyderabad in IA No.711/2023 in OA No. 51/2017 dt.15-11-2023. You are hereby informed to appear before the Hon'ble Tribunal at D.No. 3-4-8, Bhoomannagalli, Barkatpura, Hyderabad-27 on Dt. . . 2023 at 10.30 a.m., personally or through your counsel, failing which the tribunal will pass orders.

(By orders of the Hon'ble Endowments Tribunal, Hyderabad)

Sd/- MAHANT SANJAY DAS
EXECUTIVE OFFICER
ENDOWMENTS DEPARTMENT,
GOVERNMENT OF TELANGANA,
HYDERABAD.

Sri Ramchandraji Mutt,
Jumerath Bazar, Hyderabad
Rep.by its Mahant-Sri Sanjay Das Vaishnav
Cell No.9704368652

ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి

ఆర్టీసీ మెరుగైన సేవలు అందించడానికి కృషి చేయాలని నాంపల్లి ఎమ్మెల్యే మాజిద్ హుస్సేన్ అన్నారు. అహ్మద్‌నగర్, సయ్యద్ నగర్ నుంచి చార్మినార్, అఫ్జల్‌గంజ్ ప్రాంతాలకు బస్సులు నడపాలంటూ మంగళవారం మెహిదీపట్నం డిపో మేనేజర్ బీవీ కృష్ణమూర్తికు ఎమ్మెల్యే వినతిపత్రం అందజేశారు. బస్సులు లేకపోవడంతో అహ్మద్‌నగర్, సయ్యద్‌నగర్ తదితర ప్రాంతాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆర్టీసీ అధికారులకు సూచించారు. దీనికి స్పందించిన ఆర్టీసీ డిపో మేనేజర్ చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. - మెహిదీపట్నం, డిసెంబర్ 5

ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి పాటు పడుతున్నట్లు గోషామహల్ ఎమ్మెల్యే టి.రాజాసింగ్ అన్నారు. నాయకులు రమేశ్ సాంక్ల, ఘన్‌శ్యాం కచ్‌వా, పుఖ్‌రాజ్ భాటి మంగళవారం ఎమ్మెల్యేగా రాజాసింగ్ హ్యాట్రిక్ సాధించడంతో ఆయన నివాసంలో కలిసి అంజీర్ మాల వేసి సన్మానించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నియోజకవర్గంలో ఇప్పటికి రూ.500 కోట్ల నిధులతో అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. అనేక ప్రాంతాల్లో అభివృద్ధి పనులను చేపట్టాల్సి ఉందని, ఆయా పనులను చేపట్టేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజల సమస్యలు తమకు ఫిర్యాదు చేస్తే పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. ప్రజల సహకారంతోనే హ్యాట్రిక్ సాధించినట్లు తెలిపారు. - అబిడ్స్, డిసెంబర్ 5

తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలి

మెహిదీపట్నం, డిసెంబర్ 5 : తాగునీటి సమస్యలు తలెత్తకుండా అధికారులు కృషి చేయాలని నాంపల్లి ఎమ్మెల్యే మాజిద్ హుస్సేన్ అన్నారు. మంగళవారం జీఎం మహేందర్ నాయక్, డీజీఎం వికాస్, మేనేజర్ కాశీనాథ్, జలమండలి అధికారులతో ఎమ్మెల్యే సమావేశమయ్యారు. నీటి సరఫరా వేళల్లో మార్పులు తేవాలని, సమయానికి సరఫరా చేయాలని అధికారులను ఆదేశించారు. నీటి సమస్యలు ఉంటే వెంటనే పరిష్కరించాలని సూచించారు. ఆసిఫ్‌నగర్ డివిజన్ కిషన్‌నగర్, మెహిదీపట్నం, గుడిమల్కాపూర్, మల్లేపల్లి తదితర ప్రాంతాల్లో నీటి సమస్యపై స్థానికులు ఎన్నికల సమయంలో ఫిర్యాదు చేశారని, దీనిని దృష్టిలో పెట్టుకొని అధికారులు పనిచేయాలన్నారు.

అందుబాటులో ఉంటా..సేవ చేస్తా

ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలుపొందిన రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్‌ను బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డి, కార్పొరేటర్ సంతోషి రాజిరెడ్డి, స్థానిక నాయకులతో కలిసి మంగళవారం కలసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ రాజేంద్రనగర్ నియోజకవర్గంలో నిత్యం ప్రజల మధ్య ఉండి వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం పాటుపడుతున్న ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్‌గౌడ్‌ను భారీ మెజార్టీతో గెలిపించిన ఓటర్లందరికీ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు యాదిరెడ్డి, రాజిరెడ్డి, లక్ష్మారెడ్డి, దశరథ్, భూపాల్‌రెడ్డి, సందీప్‌కుమార్, వెంకట్‌రెడ్డి, మహిళానేతలు లలిత, రాజ్యశ్రీ, కుమారి సంధ్య పాల్గొన్నారు.

- బండ్లగూడ, డిసెంబర్ 5

శివాలయంలో రుద్రాభిషేకం

కార్తికమాసం నేపథ్యంలో మంగళవారం గుడిమల్కాపూర్ శివబాగ్‌లోని శివాలయంలో రుద్రాభిషేకం చేశారు. కాలనీ వాసులు పెద్ద ఎత్తున తరలి వచ్చి పూజల్లో పాల్గొన్నారు. అన్న ప్రసాద పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఆలయ కమిటీ నిర్వాహకులు భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా అన్ని వసతులు కల్పించారు. - అబిడ్స్, డిసెంబర్ 5

కాలనీ సంక్షేమ సంఘాల సమాఖ్య అధ్యక్షుడు ధూళిపాల రాజీనామా

మణికొండ, డిసెంబర్ 5: మణికొండ కాలనీ సంక్షేమ సంఘాల సమాఖ్య అభివృద్ధికి సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలుపుతున్నానని కొన్ని వ్యక్తిగత కారణాల వల్ల మణికొండ కాలనీ సంక్షేమ సంఘాల సమాఖ్య అధ్యక్ష పదవికి రాజీనామా చేస్తున్నట్లు సీతారాం ధూళిపాల ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు తన రాజీనామా పత్రాన్ని కార్యదర్శికి అందజేసినట్లు పేర్కొన్నారు.

రాజేంద్రనగర్ ఎమ్మెల్యేగా నాలుగోసారి విజయం సాధించిన ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్‌కు శంషాబాద్ జడ్పీటీసీ నీరటి తన్విరాజు దంపతులు, పార్టీ మండలాధ్యక్షుడు చంద్రారెడ్డి ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసి శుభాంక్షలు తెలిపారు. వారు మాట్లాడుతూ రాజేంద్రనగర్ నియోజకవర్గంలో ఓటమి ఎరుగని నాయకుడిగా వరుసగా నాలుగుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి రికార్డు సృష్టించారన్నారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో నీరటి రాజుముదిరాజ్, వైస్ ఎంపీపీ నీలంనాయక్, మాజీ ఎంపీటీసీ మోహన్‌నాయక్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మంచర్ల మోహన్ రావు, మాజీ సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు సత్యనందం, నరేశ్‌గౌడ్ నాయకులు పాల్గొన్నారు. - శంషాబాద్ రూరల్, డిసెంబర్ 5

అభివృద్ధి చేస్తా..

మలక్‌పేట, డిసెంబర్ 5 : మలక్‌పేట ఎమ్మెల్యేగా నాలుగోసారి విజయం సాధించిన ఎమ్మెల్యే బలాలకు పాత మలక్‌పేట డివిజన్‌కు చెందిన ఎంఐఎం నాయకులు, కాలనీవాసులు శుభాకాంక్షలు తెలిపారు. అఫ్జల్‌నగర్ కాలనీ ఎంఐఎం నాయకుడు సజ్జాద్ ఆధ్వర్యంలో మంగళవారం పంజేషాలోని ఎమ్మెల్యే నివాసంలో కలిసి సన్మానించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో ఓటువేసి గెలిపించిన ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా పనిచేస్తానని, వారి సమస్యలన్నింటిని పరిష్కరించి వారు కోరుకున్న విధంగా వసతులను కల్పించి ఆదర్శంగా తీర్చిదిద్దనున్నట్లు తెలిపారు. పాత మలక్‌పేట డివిజన్ ప్రజలు ఎన్నికల్లో తన వెన్నంటి ఉండి తన గెలుపునకు ఎంతో సహకరించారని, వారి మేలును ఎప్పటికీ మరువనని తెలిపారు. అఫ్జల్‌నగర్ కాలనీ ఎంఐఎం నాయకులు సజ్జాద్ పాల్గొన్నారు.

టాలెంట్ టెస్ట్ పుస్తకాలు అందజేత

మైలార్‌దేవ్‌పల్లి, డిసెంబర్ 5: విద్యార్థులు అన్ని రంగాల్లో రా ణించినప్పుడే విజ్ఞానవంతులుగా ఎదుగుతారని శ్రీ రామకృష్ణ సేవా సమితి సభ్యులు తెలిపారు. స్వామి వివేకానంద రామకృష్ణ మఠాన్ని స్థాపించి 125 సంవత్సరాలు పూర్తైన సందర్భంగా ఆయన స్ఫూర్తిని విద్యార్థులకు పరిచయం చేసేందుకు టాలెంట్ టెస్ట్‌ను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ మేరకు మంగళశారం ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో టాలెంట్ టెస్ట్‌కు సంబంధించిన పుస్తకాలను విద్యార్థులకు ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 16న వివేకానంద టాలెంట్ టెస్ట్-2023ను నిర్వహిస్తున్నామన్నారు. రామకృష్ణ మిషన్(సాధుసంఘ ఆవిర్భావ గాథ) అనే పుస్తకంపై ఈ టాలెంట్ టెస్ట్‌ను నిర్వహించడం జరుగుతుందన్నారు. మొదటి బహుమతిగా రూ.12,500, రెండో బహుమతిగా రూ.7,500, మూడో బహుమతిగా రూ. 5 వేలు, ప్రోత్సాహక బహుమతులు వేయి రూపాయలు అందిస్తుస్తామన్నారు.